# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు



WANTED విలేకరులు కావలెను



పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయలగ వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745




సంపుటి : 01 | సంచిక : 16 | 19.09.2025 | శుక్రవారం | పేజీలు : 02


# రండి..రండి..!

- కాలిఫోర్నియాలో వేటా ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు
- తెలంగాణ మంత్రులకు ఆహ్వానం





**పాలకుర్తి వాణి, ప్రత్యేక ప్రతినిధి:** అమెరికా కాలిఫోర్నియాలో వుమెన్ ఎంపవర్‌మెంట్ తెలుగు అసోసియేషన్ (WETA) ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు నిర్వహించనున్నారు. ఈ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర గృహనిర్మాణ, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్కకు ఆహ్వానం అదింది. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, ఉమెన్ ఎంపవర్‌మెంట్ తెలుగు అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి మంత్రులను స్వయంగా కలిసి ఆహ్వాన పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన బతుకమ్మ పండుగను విదేశాల్లోనూ ఘనంగా నిర్వహించడం తెలుగు సాంస్కృతిక వైభవానికి నిదర్శనమన్నారు.

# రాజీనామాను ఇంకా ఆమోదించలేదు

- జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

**పాలకుర్తి వాణి, హైదరాబాద్:** ఎమ్మెల్సీ పదవికి కల్వకుంట్ల కవిత రాజీనామా చేసిన విషయం తెలిసిందే. అయితే తాజాగా మీడియా చిట్ చాట్లో కవిత కీలక విషయాలు వెల్లడించారు. తన రాజీనామాను ఇంకా ఆమోదించలేదని ఆమె తెలిపారు. శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అందుబాటులో లేరని చెప్పారు. 'రాజీనామాను ఆమోదించిన 6 నెలల్లో ఎన్నికలు నిర్వహించాలి. ఇప్పుడు ఆ పరిస్థితి లేదని అంటున్నారు. నేను ఎన్నికైనప్పుడు ఆ సీటు 6 నెలలకు పైగా ఖాళీగానే ఉంది. అవసరమైతే ఛైర్మన్ ను మళ్లీ కలుస్తా' అని అన్నారు.



# రైతుల కోసం రూ.2 కోట్ల సాయం

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ బ్యూరో:** మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మంచి మనసును చాటుకున్నారు. నియోజకవర్గంలో యూరియా కోసం ఇబ్బంది పడుతున్న రైతులకు లక్ష మందికి ఒక్కొక్క బస్తా చొప్పన యూరియాలో ఉచితంగా అందజేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. ఆయన సానుకూలంగా స్పందించారు. యూరియా కోసం అవసరమయ్యే రెండు కోట్ల నిధులను ఆయన చెక్కు రూపంలో ముఖ్యమంత్రికి అందజేశారు. ఇటీవల తన కుమారుడి వివాహం జరిగిందని, రిసెప్షన్ రద్దు చేసుకుని ఆయా నిధులను రైతుల కోసం వెచ్చించనున్నట్లు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తెలిపారు.



**Coming Soon**

చౌరస్తాలో ప్రజల ముచ్చట్లు.. సమగ్ర ఆధారాలతో పాలకుర్తి వాణి ప్రత్యేక కథనాలు.. పాలకుర్తిలో హాట్ హాట్ గా మారిన రెవెన్యూ సిబ్బంది పనితీరు! ఎవరికి వారే యమున తీరే అన్నట్లుగా ఎంపీడీవో కార్యాలయ అధికారుల పని తీరు! గట్టు చప్పడు కాకుండా సాగుతున్న ఇసుక మాఫియా దందా? సోమేశ్వరాలయంలో అర్చకుల నయా దందా! పాలకుర్తి పంచాయతీ కార్యాలయంలో ఆపరేటర్ అవినీతి అక్రమాలు..! యూరియా కోసం సహచర జర్నలిస్టుల వెరైటీ దందా..!

# సాయిలుకు ఘనంగా సత్కారం

**పాలకుర్తి వాణి, జనగామ ప్రతినిధి:**

జనగామ జిల్లా కేంద్రంలో ఉన్న చిన్ననాటి ఆప్త మిత్రుడు ఆయుష్మాన్ హాస్పిటల్ అధినేత, బీసీ నాయకుడు, డాక్టర్ కల్నల్ మాచర్ల భిక్షపతిని వ్యక్తిగత విషయంలో కలవడానికి వెళ్లిన సందర్భంగా వెంటనే ఆప్యాయంగా ఆహ్వానించి aihhps రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికైన దేవరాయ సాయిలుకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం హాస్పటల్ సిబ్బందితో పాటు ఇతర ఆత్మీయనేతలతో సాయిలును సత్కరించి అభినందనలు తెలిపారు. డాక్టర్ కల్నల్ భిక్షపతి ఉమ్మడి వరంగల్ జిల్లాలో తెలియని వారు ఉండరు. దేశ సేవ కొరకు ఎంతో కృషి చేసినటు వంటి బహుజన బిడ్డ అటువంటి బహుజన నేతతో సత్కారం పొందడం చాలా సంతోషంగా ఉందని సాయిలు పేర్కొన్నారు. ఆయన ఆత్మీయ కలయిక చాలా సంతోషదాయకం. వారికి, హాస్పిటల్ సిబ్బందికి రాష్ట్ర కమిటీ పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకుడు డి.మహేందర్ నాయక్, పురుమ రఘుపాల్ రెడ్డి, కూతాటి నరసింహ, రాయపురం ఉప్పలయ్య పాల్గొన్నారు.





# బీజేపీ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్

**పాలకుర్తివాణి, జనగామ ప్రతినిధి :** బీజేపీ ఆధ్వర్యంలో జనగామ పట్టణ కేంద్రంలో ఏరియా హాస్పిటల్ లో స్వచ్ఛభారత్ నిర్వహించారు.కార్యక్రమం బొమ్మకంటి అనిల్ గౌడ్, పట్టణ అధ్యక్షులు ఆధ్వర్యంలో చేపట్టారు . ఈ కార్యక్రమానికి పెద్దలు బిజెపి జిల్లా రథసారథి సౌడ రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదినం పురస్కరించుకొని పక్షం రోజులపాటు జరిగే సేవా కార్యక్రమంలో భాగంగా జనగామ పట్టణ కేంద్రంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు శివరాజ్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి భాగాల నవీన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు దేవరాయ ఎల్లయ్య, నాయకుల పవన్ శర్మ, జిల్లా కార్యదర్శి రవి రాజా, చంద్రయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి జగదీష్, హరీష్, రమేష్, రాజు పాల్గొన్నారు.

## పాలకుర్తిలో...



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** ప్రధాని నరేంద్ర మోడీ పుట్టిన రోజు నుండి గాంధీ పుట్టిన రోజు వరకు భాజపా ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. సేవాపక్షంలో భాగంగా పాలకుర్తి భాజపా మండల శాఖ ఆధ్వర్యంలో పాటిమీద ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణం లో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కార్యదర్శి దుంపల సంపత్, మండల అధ్యక్షులు మారం రవికుమార్ ఆధ్వర్యంలో కార్యకర్తలు ఆలయ పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు వేల్పుల దేవరాజు, పెనుగొండ సోమేశ్వర్, పట్టణ అధ్యక్షుడు పబ్బా సంతోష్, మచ్చ సునీల్, తండ వినయ్, శ్రీనివాస్, కుమార స్వామి తదితరుల పాల్గొన్నారు.



# వరంగల్ మేయర్‌తో కార్పొరేటర్ల సమావేశం

**పాలకుర్తి వాణి, హనుమకొండ :** జైపూర్ మహానగర పాలక సంస్థ కౌన్సిల్ హాల్లో గురువారం మహానగర పాలక సంస్థ పాలకవర్గ సభ్యులు సమావేశాన్ని నిర్వహించారు. గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ మేయర్ గుండు సుధారాణితో కార్పొరేటర్లు సమావేశమయ్యారు. భవిష్యత్తు కార్యాచరణ పై చర్చించారు.

# నలమాద పురుషోత్తంరెడ్డి ఘన నివాళి

**పాలకుర్తివాణి, హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి తండ్రి దివంగత నలమాదా పురుషోత్తం రెడ్డి ప్రథమ వర్ధంతి గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొని పురుషోత్తం రెడ్డి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ పురుషోత్తం రెడ్డి ప్రజాసేవలో చూపిన నిబద్ధత, కష్టనష్టాలను లెక్క చేయని త్యాగస్వభావం నేటి తరాలకు స్ఫూర్తిదాయకం అని అన్నారు. ఆయన ఆశయాలను సాకారం చేయడం ద్వారా సమాజానికి నిజమైన గౌరవం చెల్లించినట్లవుతుందని పేర్కొన్నారు.



# డిసెంబర్ నెల దర్శనం కోటా విడుదల వివరాలు

**పాలకుర్తి వాణి, తిరుమల :** 2025 డిసెంబర్ నెలకు సంబంధించి టీటీడీ విడుదల చేయు వివిధ దర్శనాల, గదుల కోటా వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఆర్జిత సేవా టికెట్లకు సంబంధించిన డిసెంబర్ నెల కోటాను సెప్టెంబర్ 18న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఈ సేవా టికెట్ల ఎలక్ట్రానిక్ డిప్ కోసం సెప్టెంబర్ 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. అంగ ప్రదక్షిణ టోకెన్లను కూడా ఈ నెల నుండి ఆన్ లైన్ లో ఎలక్ట్రానిక్ డిప్ ద్వారా జారీ చేయనున్నారు. ఈ టికెట్లు పొందిన వారు సెప్టెంబర్ 20 నుండి 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లించిన వారికి లక్కీడిప్‌లో టికెట్లు మంజూరవుతాయి. కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవ టికెట్లను సెప్టెంబర్ 22న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్ లైన్ లో విడుదల చేయనుంది.



# రఘునాథపల్లిలో గంజాయి పట్టివేత

**పాలకుర్తి వాణి, జనగామ :** ఎండు గుంజాయిని తరలిస్తున్న వ్యక్తిని రఘునాథపల్లి పోలీసులు అరెస్టు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. కణ్హాయి కుసులియా హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఓ బార్ అండ్ రెస్టారెంట్లో చెఫ్గా పనిచేస్తున్నాడు. ఆంజానగర్లో నివాసం ఉంటున్నాడు. ఆయన స్వగ్రామం ఒడిశా రాష్ట్రంలోని రాయగడ జిల్లా కుసుంగుడి. కుసులియా ఎండు గంజాయిని తరలిస్తుండగా రఘునాథపల్లిలోని గవర్నమెంట్ స్కూల్ వద్ద పోలీసులు పట్టుకొని పంచనామా చేశారు. అతని వద్దనున్న రెండు ప్యాకెట్లలో గంజాయిని సుమారు రూ.2,07,500 విలువైన గంజాయిని రఘునాథపల్లి ఎస్సైడి నరేష్ పట్టుకుని ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. దర్యాప్తు అధికారి ఏ శ్రీనివాసరెడ్డి సీఐ జనగామ రూరల్ నిందితుని జ్యుడీషియల్ రిమాండ్ తరలించారు.



# కళాకారులకు డప్పుల పంపిణీ

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** మండలంలోని ఈరవెన్ను గ్రామానికి చెందిన కాంగ్రెస్ నేత కూస భాస్కర్ తండ్రి కొమురయ్య ఏడాది మాసం జ్ఞాపకార్థంగా ఆది జాంబవంతుని వారసులు, మాదిగ మహారాజులకు డప్పులు పంపిణీ చేశారు. సుమారు 60 అందజేసినట్లు భాస్కర్ తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముసుకు రాంబాబు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు సింగిరెడ్డి సత్తన్న, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బీర్రు సోమేశ్వర్, ఐలమ్మ మార్కెట్ డైరెక్టర్ గోనె అశోక్ రెడ్డి, నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షుడు గోనె మహేందర్ రెడ్డి, బిజెపి అధ్యక్షుడు ముస్కు ఉప్పలయ్య, తాజా మాజీ ఎంపీటీసీ కొడిశాల యాదగిరి, గాదరి ఉపేందర్, గాదరి సోమయ్య, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341